## సద్వినియోగం చేసుకోవాలి

ఉట్నూర్, అక్టోబర్ 2: గిరిజన గురుకుల సంస్థ ఆధ్వర్యంలో 2023-24సంవత్సరా నికి నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ కోసం పీవీటీజీ తెగల విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పా య్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని హయత్‌నగర్ సీవోఈలో 50మంది విద్యార్థుల కోసం కోచింగ్ ఇవ్వ నున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ బైపీ సీ గ్రూప్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ ధ్రువీకరణ పత్రాలతో రీజినల్ కో ఆర్డినేటర్, గిరిజన గురుకుల కార్యాలయంలో దరఖా స్తు చేసుకోవాలని సూచించారు. కోచింగ్ తీ సుకునే విద్యార్థులకు ఉచిత భోజన వసతి, స్టడీ మెటీరియల్‌తో పాటు అనుభవజ్ఞులైన బోధనా సిబ్బందితో కోచింగ్ ఇవ్వడం జరు గుతుందని తెలిపారు. పీవీటీ జీ బాలబా లికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.


పార్టీలో చేరుతున్న నాయకులు

# బీఆర్‌ఎస్‌లోకి కాంగ్రెస్ శ్రేణులు

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 2: గ్రామాల్లో బీ ఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమా లను చూసి, పెద్ద సంఖ్యలో వివిధ పార్టీల నా యకులు గులాబీ కండువా కప్పుకుంటున్నారు. ఖానాపూర్ మండలంలోని ఎర్వచింతల్ గ్రామం లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు సర్పంచ్ గొడారి గో పాల్, వైస్ ఎంపీపీ వాల్ సింగ్ ఆధ్వర్యంలో బీఆ ర్ఎస్ పార్టీలో చేరి గులాబీ కండువా కప్పుకున్నా రు. గ్రామంలో సుమారు 60 మంది పార్టీలో చేరి నట్లు సర్పంచ్ తెలిపారు. ఆకుల తిరుపతి, కొం డ్రా రమేశ్, సత్తన్న, ఈరవత్తుల శంకర్, గుగ్గా వత్ సురేశ్, ధన్‌రాజు, నాగావత్ ప్రకాశ్, అలిశెట్టి సతీశ్, రాందాస్ శేఖర్, నవీన్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ బాలుర జట్టుకు తృతీయ స్థానం

రెబ్బెన, అక్టోబర్ 2: నిజామాబాద్ జిల్లాలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మిం టన్ క్రీడల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాలుర జట్టు తృతీయ స్థానం సాధించినట్లు ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.నారాయణరెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 30వ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జరిగిన బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర స్థాయి పోటీల్లో రంగారెడ్డి జిల్లా జట్టుపై గెలుపొంది తృతీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. జట్టును క్రీడా సంఘాల ప్రతినిధులు ఎస్.తిరుపతి, పీఈటీ భాస్కర్, మహేందర్‌రెడ్డి, మారిన వెంకటేశ్వర్లు, శంకర్, హరిలాల్, మల్లేశ్, ఆర్.శ్రీనివాసరెడ్డి, కుమ్మరి మల్లేశ్, గోపాల్ అభినందించారు.


మూడోస్థానంలో నిలిచిన ఆదిలాబాద్ బాలుర జట్టు

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
jobs Apply Now!
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ఒకరి ఆత్మహత్య

కుంటాల, అక్టోబర్ 2: కడుపునొప్పి భ రించలేక ఓ వ్యక్తి అంబుగాంలో సోమవా రం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరా ల ప్రకారం చాలా కాలంగా బాసరి శంకర్ క డుపునొప్పితో బాధపడుతున్నాడు. నొప్పిని భరించలేక సోమవారం ఉదయం అతని కు మారుడికి ఫోన్ చేసి అమ్మను, కుటుంబ స భ్యులను మంచిగా చూసుకోమని చెప్పి పురు గుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య, ముగ్గురు కుమారులు ఉన్నా రు. కు టుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసినట్లు ఎస్ఐ హన్మండ్లు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

ముథోల్, అక్టోబర్, 2 : మండల కేంద్రం లో రైతు ఐలోల్ల పోతన్నకు చెందిన గేదె సోమవారం విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. రైతు తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగా చేనులో మేత మేస్తున్న క్రమంలో పక్కనే కరెంట్ స్తంభానికి ఉన్న వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. గేదె విలువ రూ. 70 వేలు ఉం టుందని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించా లని రైతు కోరాడు.

## రిటైర్డ్ ఆర్మీ జవాన్‌కు ఘన స్వాగతం

తానూర్, అక్టోబర్ 2 : మండలంలోని బెల్‌తరోడ గ్రామానికి చెందిన గోప వినోద్ 17 ఏండ్లు ఇండియన్ ఆర్మీలో పని చేసి సెప్టెంబర్ 30న ఉద్యోగ విరమణ పొం దాడు. కాగా, సోమవారం గ్రామానికి రావడంతో గ్రామ సర్పంచ్ గోప సాయినాథ్ బంధువులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ప్రధాన రోడ్డు నుంచి గ్రామం లోని ఇంటి వద్దకు ర్యాలీ నిర్వహించారు. గ్రామ దేవత లకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఊరేగించి శాలువా పూలమాలలతో సన్మానించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్మీ జవాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బంధు వులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.


సన్మానించి, స్వాగతం పలుకుతున్న స్థానికులు

# హక్కుల కోసం ఐక్యంగా ముందుకెళ్దాం

■ నిర్మల్ ఆత్మగౌరవ సభలో ముదిరాజ్ సంఘం నాయకులు


ఐక్యతను చూపుతున్న ముదిరాజ్ సంఘం నాయకులు

నిర్మల్ టౌన్, అక్టోబర్ 2: ముదిరాజ్‌లు తమ హక్కుల కోసం ఐక్యంగా ముందుకెళ్దామని ముది రాజ్ ఆత్మగౌరవ సభలో పలువురు వక్తలు పిలు పునిచ్చారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మి నీ స్టేడియంలో జిల్లా ముదిరాజ్ ఆత్మగౌరవ సభను సోమవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. నిర్మల్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గం నుంచి సుమారు పదివేల మంది ముదిరాజ్‌లు స మావేశానికి హాజరయ్యారు. ముదిరాజ్ సేవా స మితి రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్, ముదిరాజ్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్ ముదిరాజ్ మాట్లా డారు. రాష్ట్ర జనాభాలో 60 లక్షల మంది ముది రాజ్‌లు ఉన్నారని వారి ఆత్మగౌరవం కోసం ప్రతి జిల్లాలో సభలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. ముదిరాజ్‌లను బీసీ ఏలో చేర్చాలని, జనాభా ప్రతిపాదికన రాజకీయ అవకాశాలు కల్పించాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. సభాధ్యక్షులు యాటకారి సాయన్న, జిల్లా అధ్యక్షులు బోండ్ల గంగా ధర్,రాష్ట్ర నాయకులు పిట్టల భూమేశ్, జిల్లా నాయకులు రమేశ్, పాతర్ల గణేశ్, కొడుకల గంగా ధర్, సుంకరి సాయన్న, పోతన్న, దాసరి దత్తు, శంకర్, అనిల్, కిష్టన్న, మండె శ్రీధర్, నాగారాజు, హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ వేషధారణలో డ్రైవర్


నిరంజన్

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 2: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ ఆర్టీసీ డ్రైవర్ నిరంజన్ గాంధీ వేషధారణలో ఆకట్టుకున్నా న్నాడు. ఏటా డ్రైవర్ నిరంజన్ ఈ రోజు గాంధీ వేష ధారణలో కనిపిస్తుంటారు. ఒంటినిండా సిల్వర్ కల ర్‌ను పూసుకొని చేతిలో కర్ర పట్టుకొని మహాత్మా గాంధీ వేషధారణలో పలువురి మన్ననలు పొందుతున్నాడు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ సుల్తాన్, డిప్యూటీ ఆర్ఎం ఆపరేషన్స్ ఎస్. ప్రణీత్, డిప్యూటీ ఆర్ఎం(ఎం) సురేశ్, చౌహాన్, ఎంఎఫ్ రాజేందర్, సీఐ విశ్వనాథ్, ఆఫీసర్ సూపరిం టెండెంట్ విలాస్, అకౌంటెంట్ మోహన్, ఎస్ ఎం జనార్దన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం


నివాళులర్పిస్తున్న జిల్లా జడ్జి కర్ణ కుమార్

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 2: జిల్లా కేంద్రంలోని సబ్ జైలులో గాంధీ జయంతి వేడుకలు, ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్ హాజరై, గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీజీ శాంతి, అహింస మార్గాలతో భారతా వనికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టారని అన్నారు. బాపూజీ పుట్టిన రోజు సందర్భంగా జైల్లో ఖైదీల సంక్షేమ దినో త్సవం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఖైదీలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అంద జేశారు. కార్య క్రమంలో అసిస్టెంట్ సెషన్ జడ్జి అజేశ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ , జైల్ సూపరింటెండెంట్ చిరం జీవి, సిబ్బంది బాలయ్య, రమేశ్, జితేందర్ తదితరులున్నారు.

గాంధీ చౌక్‌లో..

నిర్మల్ పట్టణంలోని గాంధీ చౌక్‌లో సోమవారం గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి కౌన్సి లర్ మేడారం అపర్ణ- ప్రదీప్ పూలమాల వేసి నివాళులర్పిం చారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్య క్రమంలో కాలనీ వాసులు తదితరులున్నారు.

## గిరిజన యూనివర్సిటీ తేవడంలో విఫలం

ఎదులాపురం, అక్టోబర్ 2: ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయడంలో ఎంపీ సోయం బాపురావు విఫలమయ్యారని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉట్నూర్ డివి జన్ కేంద్రంలో ఏర్పాటు చేయాలని, ఆదివాసీ సంఘాలు, విద్యార్థి సంఘాలు, వివిధ ప్రజా సంఘాలు దశాబ్దాల కాలం నుంచి ఉద్యమాలు చేశారని గుర్తుచేశా రు. ఎంపీగా గెలిపిస్తే ఈ ఆదివాసీ ప్రాంతం అభివృద్ధి అవుతుందని సోయంపై ఎన్నో ఆశలు పెట్టుకుంటే, అభివృద్ధి విషయం దేవుడెరుగు.. కనీసం ఆయన కూడా ఈ ప్రాంతంలో అందుబాటులో లేకుండా పోయారన్నారు. అవకాశ వాద ఎంపీ సోయం, బీజేపీ నాయకులకు తగిన బుద్ధిరానున్న ఎన్నికల్లో చెప్పాలని పిలుపునిచ్చారు.

## మల్లాపూర్ కేసులో నిందితుల రిమాండ్

లక్ష్మణచాంద, అక్టోబర్ 2: మండలంలోని మల్లాపూర్‌లో ఇటీవల సంచలనం రేపిన హత్యకేసులో నిందితులను పోలీ సులు మంగళవారం రిమాండ్ చేశారు. ఈ కేసుకు సంబంధిం చిన వివరాలను జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో డీ ఎస్పీ గంగారెడ్డి వివరించారు. మల్లాపూర్ గ్రామానికి చెందిన చిలారి చిన్న మల్లు, చిలారి పెద్దమల్లు అన్నదమ్ములు. వారికి చాలా ఏండ్లుగా భూతగాదాలు ఉన్నాయి. ఈ విషయమై పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు జరిగాయి. ఈ క్రమం లో తమ్ముడు చినమల్లును చంపేందుకు పెద్దమల్లు పథకం రూపొందించాడు. గత నెల 29వ తేదీన ఇంటివద్ద చినమల్లు, పెద్దమల్లు భార్యల మధ్య వాకిలి విషయంలో గొడవ తలెత్తిం ది. ఇదే అదునుగా పెద్దమల్లు, అతడి కుమారుడు మహేశ్ కలి సి కత్తి, ఇనుపరాడుతో చినమల్లుపై దాడి చేశారు. విచక్షణార హితంగా కొట్టారు. దీంతో చినమల్లు అపస్మారకస్థితికి చేరుకు న్నాడు. దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ గత నెల 30న మృతి చెందాడు. ఈ క్రమంలో పెద్దమల్లు, మహేశ్‌ను పోలీసులు రిమాండ్‌కు తరలించడంతో పాటు హత్యకు ఉప యోగించిన కొడవలి, కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677